# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 127 | వరంగల్ | బుధవారం, 28 జనవరి 2026 | పేజీలు : 02




# నేటి నుంచి మహాజాతర

- గిరిజన కుంభమేళకు సర్వం సిద్ధం
- జాతర ఏర్పాట్లు అదుర్స్
- సిద్ధమైన అధికార యంత్రాంగం

**పాలకుర్తి వాణి, వరంగల్ :** మేడారం మహాజాతరకు సమయం ఆసన్నమైంది. నేటి నుంచి నాలుగు రోజుల పాటు జాతరను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాట్లు చేపట్టింది. ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల నుంచి భక్తులు తరలి రాబోతున్నారు. ఈ మహా జాతరకు 2 కోట్ల మందికి పైగా భక్తులు వస్తారని అధికారుల అంచనా వేస్తున్నారు. దీనికి తగ్గట్లుగా ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. అనేక మంది నెలరోజుల ముందు నుంచే గద్దెల వద్ద మొక్కులు చెల్లిస్తున్నారు. ఇప్పటికే 30 లక్షల మందికి పైగా భక్తులు మొక్కులు చెల్లించుకున్నట్లు సమాచారం. నేటి నుంచి ప్రారంభమయ్యే మహాజాతరకు భద్రత, రద్దీ నియంత్రణ తదితర అంశాలకు ప్రాధాన్యమిచ్చి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు అధికారులు.



**నేడు సారలమ్మ, రేపు సమ్మక్క..**

జనవరి 28న సారలమ్మ, జనవరి 29న సమ్మక్క గద్దెలపైకి చేరుకుంటారు. జనవరి 30న భక్తులు మొక్కులు చెల్లించగా.. జనవరి 31న దేవతలు వనప్రవేశంతో జాతర ముగుస్తుంది. అయితే జాతర ప్రారంభానికి ముందే భక్తులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. దీంతో మేడారం వెళ్లే దారులన్నీ రద్దీగా మారాయి.

**పకడ్బందీగా ఏర్పాట్లు..**

జాతర విధుల్లో పోలీసు శాఖది కీలక పాత్ర. ఈ జాతర ముగిసే వరకు 25 మంది ఐపీఎస్ పర్యవేక్షణలో 13 వేల మంది సిబ్బంది పని చేయనున్నారు. ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో వరంగల్ సీపీ, రామగుండం సీపీ పర్యవేక్షణలో గద్దెలు, ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, జాతర కోర్ ఏరియాలో భక్తుల రద్దీ నియంత్రణ విభాగాలు పని చేసేలా కసరత్తు చేశారు. అలాగే జాతరలో పాత నేరస్తుల సంచారం, తప్పిపోయిన వారి గుర్తింపు, దర్శన సందర్భంలో రద్దీ, ట్రాఫిక్ సమస్యలను గుర్తించేలా అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. వీటన్నింటి కోసం 20 డ్రోన్ కెమెరాలు, 450 సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంతో అనుసంధానించి నిఘా ఉంచుతున్నారు.



## మోగిన మున్సిపల్ ఎన్నికల నగారా

### ఎన్నికల నోటిఫికేషన్ జారీ

**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** మున్సిపల్ ఎన్నికలకు షెడ్యూలు విడుదలయింది. 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో పోలీసులు సైతం ఎక్కడికక్కడ తనిఖీలు ముమ్మరం చేశారు.

**జనవరి 28 - నామినేషన్ల స్వీకరణ ప్రారంభం**

**జనవరి 30 - నామినేషన్లు దాఖలు చేసేందుకు చివరి తేదీ**

**జనవరి 31 - నామినేషన్ల స్క్రూటినీ**

**ఫిబ్రవరి 03 - నామినేషన్ల ఉపసంహరణకు తుది గడువు**

**ఫిబ్రవరి 11 - పోలింగ్**

**ఫిబ్రవరి 12 - అవసరమైన చోట రీపోలింగ్**

**ఫిబ్రవరి 13 - ఓట్ల లెక్కింపు**

**ఫిబ్రవరి 16 - మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నిక, కార్పొరేషన్ మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక**



## మేడారంలో మీడియా సెంటర్ ప్రారంభం

**పాలకుర్తి వాణి, మేడారం : సమ్మక్క సారాలమ్మ జాతర 2026 నేపథ్యంలో ములుగు జిల్లా మేడారంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ ను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క, కలెక్టర్ దివాకర్ ప్రారంభించారు. జనగామ జిల్లా డిపిఆర్ఓ పల్లవి పాల్గొన్నారు.**

# మహిళల సంక్షేమమే లక్ష్యం

- మహిళలకు ఇందిరమ్మ చీరలను
- పంపిణీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, తొర్రూరు :** మహబూబాబాద్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం,తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అన్నారు.అందులో భాగంగానే పండుగ వేళ మహిళలకు గౌరవప్రదంగా చీరలను అందిస్తున్నామని తెలిపారు.పేద, మధ్యతరగతి కుటుంబాల మహిళలకు ఈ చీరలు ఆనందాన్ని,ఆత్మవిశ్వాసాన్ని అందిస్తాయని అన్నారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలనే ఉద్దేశంతో ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు, పార్టీ నాయకులు,మహిళలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో కుమారుడిని చేర్పించిన తహసీల్దార్

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** సర్కార్ బడి అంటే చిన్న చూపు చూసే ఈ రోజుల్లో సర్కార్ బడిలో వుండే అన్నిరకాల వసతులు ,ఉత్తమ ఉపాధ్యాయులు ,నాణ్యమైన విద్య అందుబాటులో వుంటాయి. ఎన్నో రకాల వసతులతో హంగులతో ప్రైవేట్ పాఠశాల కు దీటుగా చక్కని ఆహ్లాదకరమైన వాతావరణం కలిగి ఉన్నాయి. ఉత్తమ పాఠశాలగా జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంశపత్రం అందుకున్న జనగాం జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో పాలకుర్తి తహసీల్దార్ సరస్వతి తన కుమారుడిని 4 తరగతి లో చేర్పించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిదిరాల.శ్రీనివాస్ ,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం తాసిల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు సదుపాయాలు సౌకర్యాలు కలిగి ఉన్నాయని అన్నారు.

# దివ్యాంగులకు అండగా ప్రభుత్వం

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**పాలకుర్తి వాణి, భూపాలపల్లి,** 27 జనవరి: అర్హులైన ప్రతి ఒక్క దివ్యాంగుడికి సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈరోజు భూపాలపల్లి మంజూరునగర్ లోని ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన అర్హులైన దివ్యాంగులకు ఎలక్ట్రికల్ స్కూటీలు, విద్యార్థులకు ల్యాప్ టాప్ లను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సమాజంలోని ప్రతి వర్గానికి చేరాలనే లక్ష్యంతో పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా దివ్యాంగుల సంక్షేమానికి ప్రజాప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. దివ్యాంగుల సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అర్హత కలిగిన ఎవరికీ అన్యాయం జరగకుండా ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. యాదవకాలనీలో కొత్త విద్యుత్ లైన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే...భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని యాదవకాలనీ 5వ వార్డు లో కొత్తగా ఏర్పాటు చేసిన విద్యుత్ లైన్లను ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్విచ్చాన్ చేసి ప్రారంభించారు.




# అంగన్వాడీ పిల్లలకు దుస్తుల పంపిణీ

**పాలకుర్తి వాణి, తరిగొప్పుల :** మండలకేంద్రంలోనీ అంగన్వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. అంగన్వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు, మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని, చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి అంగన్వాడీ కేంద్రాలు కీలక వేదికలుగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భాగ్య లక్ష్మి,అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు నిరంతరాయ విద్యుత్ సరఫరా

## జనగామ ఎస్ఈ చెరుకు సంపత్ రెడ్డి




**పాలకుర్తి వాణి, స్టేషన్ ఘన్‌పూర్ :** స్టేషన్గన్పూర్ డివిజన్ పరిధిలోని మినీ మేడారం సమ్మక్క,సారలమ్మ జాతర జరిగే ప్రాంతాలు ఇప్పగూడెం, తాటికొండ, లింగంపల్లిలో డిఈ ఆపరేషన్ ఘనపూర్ బి.సారయ్య తోకలిసి పర్యవేక్షించిన (టిజిఎన్పిడిసీఎల్) జనగాం జిల్లా (ఎస్ఈ) చెరుకు సంపత్ రెడ్డి డివిజన్ పరిధిలోని సమ్మక్క, సారలమ్మ మినీ మేడారం జాతరకు నిరంతరాయ సరఫరా అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఘనపూర్ మండలంలోని తాటికొండలో జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా చేసే ప్రత్యేక లైన్ ను పరిశీలించి విద్యుత్ అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం చిల్పూర్ మండలం లింగంపల్లిలో జాతరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విద్యుత్ నియంత్రికను సిబ్బంది తోకలిసి ప్రారంభించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లింగంపల్లి జాతరకు 100కేవిఎ సామర్థ్యం కలిగిన రెండు విద్యుత్ నియంత్రికలతో పాటు,63కేవిఎ సామర్థ్యం కలిగిన మరో నియంత్రికను అందుబాటులో ఉంచామన్నారు. పర్యటనలో భాగంగా ఇప్పగూడెంలోని జాతర ప్రాంతంలో విద్యుత్ సరఫరా పనులను పరిశీలించిన అనంతరం జాతర నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఘనపూర్ ఏడిఈ పాల్వాయి రణధీర్ రెడ్డి, ఏఈలు శివకుమార్, పి.శంకర్, బి.సురేష్, సర్పంచులు మందపురం రాణి, శిరీష్ రెడ్డి, పనికర సోమయ్య, ఇప్పగూడెం జాతర చైర్మెన్ తోట వెంకన్న, వైస్ చైర్మెన్ కరుణాకర్, లైన్ ఇన్స్పెక్టర్లు శౌంఠిరెడ్డి పెద్దిరెడ్డి, లకావత్ కాలురామ్, లైన్మెన్లు దుబ్బాక సాయిబాబు, గునిగంటి కృష్ణం రాజు, జి.సురేందర్, అన్మ్యాండ్ వర్కర్స్ గుర్రం రాజు, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఉచిత ఆరోగ్య శిబిరం

**పాలకుర్తి వాణి, హనుమకొండ :** సమ్మక్కసారల జాతర సందర్భంగా అగ్రంపహాడ్‌లో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంగా ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, రక్తదానం, ఆరోగ్య సేవల ద్వారా ప్రజలను ప్రయోజనం చేస్తున్న రెడ్ క్రాస్‌కు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, రాష్ట్రంలోనే ఉత్తమ రెడ్ క్రాస్‌గా హనుమకొండను నిలబెట్టిన పాలకవర్గాన్ని అభినందించారు.రెడ్ క్రాస్ చైర్మన్ డా. పి. విజయచందర్ రెడ్డి తెలిపినట్లుగా, పాలకవర్గ సహకారంతో ప్రతి రెండు సంవత్సరాలకు ఈ జాతర సమయంలో ఐదు రోజులు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ చేస్తారు. అనంతరం SJP ఫౌండేషన్ సహకారంతో హెల్మెట్లు, వరల్డ్ ఎన్విరాన్మెంట్ ఆర్గనైజేషన్ ద్వారా జూట్ బ్యాగ్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, బిళ్ల రమణారెడ్డి, ఆర్‌డీఓ కె. నారాయణ, దేవస్థాన ఇన్‌చార్జ్ నాగేశ్వర్ రావు, అగ్రంపహాడ్ జాతర చైర్మన్ వంచ రంగారెడ్డి, వైద్యులు, అధికారులు పాల్గొన్నారు.

Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341